కథ

# ఖరీదైన పొదుపు

కట్టుకోలు సుబ్బారెడ్డి

'ఏమిట్నాయనమ్మా! నేనిక్కడుంటే, నామీదరుస్తావూ? అంటాడు, మనవడు టీవీ దగ్గర్నుంచి. స్నానానికెళుతూ కళ్లజోడు తీసిన ఈవిడ మరప్పుడు ఫ్యాను దగ్గరకెళ్లిందెవరబ్బా? అని ఆరాతీస్తుంది. మనవరాలని తెలుతుంది. ఏమే గుంటముండా! ఆ ఫ్యాను దగ్గరకెళ్లొద్దని నీకెన్నిసార్లు చెప్పానే అంటుంది. మనవరాలికి షాకు కొట్టిందన్నంత భయాందోళనలతో.

నాయనమ్మ భయాందోళనలను కోపంగా భావించిన మనవరాలు-నాకెప్పుడు చెప్పావు నాయనమ్మా? అయినా నేనాఫ్యాను దగ్గరకెళ్లనే లేదు, అయినా నన్నంటావు, అన్ననయితే ఏమీ అనవు, అసలందరూ ప్రతిసారీ నన్నే అంటారు? అని సాగిన్తుందా మనవరాలు. ఇక ఆ మనవరాలిని సముదాయించి ఈవిడ స్నానానికి వెళ్లేటప్పటికి తారీకు మారుతుంది.

నా మనసులోని మనసా అర్థమయ్యింది కదా మా ఇంటి ఓనరు బాధ.

గురి చూస్తున్న లక్ష్యం తప్పా మరేమీ కనబడనిది అర్జునుని కొక్కడికే కాదు నేను కూడా ఆ కోవలోని వాణ్ణే!. ప్రతీదీ... చెప్పాలీ అనంటే-మోపెడ్ నడుపుతూనే-ఎక్కడదాకా వచ్చానో? కరంటు వస్తువులమ్మే షాపు బోర్డెక్కడన్నా కనపడుతుందేమో అని తేరిపార చూచాను. లక్కీగా, జస్ట్ కుడిచేతేపున నాక్కావలసిన బోర్డు కనబడింది. ఆపుదామనుకునేలోపే ఇక్కడెక్కడా రైట్ టర్నింగు ఎలాచెయ్యరన్న హోంగార్డ్ కేకలకు భయపడి తిన్నగా పోనిచ్చాను. రెండు కిలోమీటరెళ్లినాక కుడికి తిరిగే అవకాశమొచ్చింది, కానీ బలవత్తరమైన నా జ్ఞాపకశక్తిని గురించి మీకు చెప్పాను గదా! దాన్ని ఋజువు చేసే అవకాశం వెంటనే వచ్చింది. చూడండి మరి నాగొప్పు? ఇప్పుడు నేను కుడివైపుకు తిరిగి ఆ కరంటు షాపుదగ్గరకెళ్లే వరకూ ఎలాగోలాగా బండిలో నేనవలంబించే పొదుపు విధానం మీదా, నా జ్ఞాపకశక్తి మీదా నాకు..చాలా..నమ్మకం. ప్రస్తుతం పనిమీద ఒన్‌టవున్‌కెళ్లి తిరిగి వస్తున్నాను. 'పనిమీద' వెళ్లివస్తున్నానూ...అంటే అవేవో హీరోహోండా, బజాజు చేతక్కూ అంటే వున్నట్లుగానే 'పని' అనే ఏదో ఒక వాహనం వుంది, దానిమీద వెళ్లి వస్తున్నానని అర్థంకాదు. వన్‌టవునులో పనివుంటే వెళ్లివస్తున్నానూ అనర్థం.

ప్రతీదీ... వివరించాలంటే... మరి... కష్టమే! కొన్ని...అర్థం చేసుకోవాలి!

ప్రతిదీ వివరించమనేవరడిగారూ? అంటున్నావా!, నువ్వెవరూ? అడగడానికి? ఓహో పాత సినిమాలలోలాగా నా మనసే అటొక మనిషిగానూ ఇటొక మనిషిగానూ నిలబడి అడుగుతోందన్నమాట.సరెసరే! ట్రాఫిక్కు బాగా ఇబ్బందిగా వుంది, నీ సంగతి తరువాత చూస్తాను.

ఆఁఎక్కడున్నానూ... పనిమీద... అలాకాదు. పనుంటే వెళ్లివస్తున్నా. ఒన్‌టవునులో వస్తువులూ, సరుకులూ, చౌకగా వుంటాయన్న విషయం, అకస్మాత్తుగా గుర్తొచ్చింది. అకస్మాత్తుగా గుర్తురావటమంటే...గుర్తురావటమేగాని, జ్ఞాపకశక్తి సామర్థ్యానికేదో లోటో, భంగమో కాదు. అంతేగాక నా జ్ఞాపక శక్తికీ, పొదుపుచేసే విధానానికి వున్న అవినాభావ సంబంధ బంధం, (అబ్బ ఎంతెంత మంచి పదాలు పడుతున్నాయో!) ఎంత చక్కగా పనిచేస్తోందో చూడండి. అల్లప్పుడెప్పుడో కొన్న టేబులు ఫ్యాను వైరును అక్కడక్కడా ఎలుకలు కొట్టేశాయి. అంతా కలిపితే బారెడున్నరుంటుందో వుండదో, అక్కడికీ ఎవో అతుకులూ, టేపులూ చుట్టి పని గడుపుకుంటున్నాం. ఈదపా బజారు కెళ్లినప్పుడు ఆ వైరు పట్రండి బాబూ! అని మా ఇంటి ఓనరు నెత్తీనోరూ కొట్టుకుంటోంది.మా ఫ్యానువైరు ఎలుకలు కొడితే దానికి ఆ ఇంటి ఓనరు నెత్తీ నోరెందుకు కొట్టు కోవాలంటా(రా)వా! అదే మరి...ప్ర-తీ-దీ వివరించాలంటే కష్టమనేది. మా ఇంట్లో ప్రతిదీ మా ఆవిడ ఇష్ట ప్రకారమే గదా జరిగేది, అందుకని ఆవిణ్ణి మా ఇంటి యజమాని అంటుంటాను, కాబట్టి మా ఇంటి ఓనరని ఇంగ్లీషులో చెప్పేనన్నమాట. ఆఁ ఏమిటీ నీది తెలుగు మీడియమా! వెరీగూడ్ అలా చెప్పవే! తెలుగు మీడియాన్ని మించిన మీడియమే లేదు...దీని సంగతి తరువాజ్జూద్దాం! చ...చ...వెరీగూడ్ అనకుండా, బాగు బాగు అనుండాల్సింది.ఎవో అతుకులూ టేపులూ చుట్టుకున్నారు గదా! ఇంకా ఆవిడకొచ్చే ఇబ్బందేమిటబ్బా! అని నీకనిపించొచ్చు, అయినా పాపం ఆవిడకుండే వేసవి శెలవలకు మనవలూ మనవరాళ్లూ అందరూ వస్తారుకదా! రాత్రిపూట ఆరు బయట ఆ ఫ్యాను పెట్టుకొని పడుకోవటం అలవాటు. అన్నాలు తిన్న పిల్లలు ఆటలు మొదలెడతారు. స్నానానికని బయలుదేరిన ఈవిడ మళ్లా ఏదో సవరింపుకని ఇటొస్తుంది. పిల్లలు పరుగులెడుతూ ఫ్యాను దగ్గర దగ్గరదాకా వస్తున్నారా అనిపిస్తుంది. ఆ ఎలుకలు కొట్టిన వైరెక్కడ ముట్టుకుంటారో అదెక్కడ షాకు కొడుతుందోనన్న ఆలోచన కలిగించిన భయంతో-

'ఒరే... ఫ్యానురా... ఫ్యాను' అని ఈవిడరుస్తుంది, ఒరే పాములా...పాము అనే లెవలులో. పక్కింటాళ్లు తొంగిచూచి ఏమీలేదులే అని నిరాశపడి తెచ్చిన కర్ర తిరిగి తీసుకొనిపోతారు.

పెట్రోలు సరిపోతుంది గానీ తిరిగిరావడానికి సరిపోదు. కాబట్టి తిన్నగా ఇంకో రెండు కిలోమీటర్ల దూరానవున్న పెట్రోలు బంకు దగ్గరకెళ్లి బండిలో పెట్రోలు కొట్టించుకొని తిరిగి ఆబోర్డు కనపడిన చోటుకెళ్లాను.

బండి పార్కింగులో పెట్టి పార్కింగు స్లిప్పుమీది నంబరూ, బండి మీద చాక్‌పీసుతో పార్కింగు కుర్రాడు వేసిన నంబరూ సరిచూచుకొన్నాను. నాలాటి ముందు చూపు గలవారి సంగతి కాదుగానీ, ఒకోసారి ఈ చీటీలతో చాలా ఇబ్బందులొస్తాయి. సినిమా హాల్లో ఒకసారి మా సుబ్బారావు గాడి బండిమీద వేసిన నంబరొకటీ, వాడిచేతికిచ్చిన స్లిప్పు మీది నంబరొకటీ అయ్యేటప్పటికి లేరని నిర్ధారించుకొని, అప్పుడప్పుడు కూడా బండి వీడికి అప్పజెప్పుతున్నట్లు రాయించుకొని మరీ బండిచ్చారు. మార్నింగు షో, మ్యాట్నీ, కూడా చూసిన హీరో అభిమానొకడు–వీణ్ణిచూసి స్థాఫనుకొని–బాత్ రూములో నీళ్లు రావటం లేదని పోట్లాడాడు. దానితోటి వీడికి తాను సినిమాహాలు స్టాఫులోవాడు కాదని నిరూపించుకోవలసొచ్చింది. ఇక అప్పట్నించీ సినిమా కెళ్లాలంటే నడిచే వెళ్లాలన్న రూలు పెట్టాడు. కానీ వాళ్లావిడ రెండ్రోజులపాటు వంట చెయ్యటానికి సైతం మంచం దిగలేదు. చివరి ప్రయత్నంగా పుట్టింటికెళతానని బెదిరించింది. అదిగో అప్పుడులొంగి ఆటోలో వెళ్ళి రావడానికి ఒప్పుకున్నాడు. పుట్టింటికెళతా ననటంకాదూ...లేచిపోతాననిగానీ అధమపక్షం విడాకులిస్తాననిగానీ...బెదిరించుంటుంది. లేకపోతే వీడంత తేలిగ్గా లొంగుతాడా?, అని వాడి విరోధులంటారు నమ్మకండి. సరే చీటీ సరిచూసుకొని కరంటు సామాన్లని బోర్డున్న కొట్లోకెళ్లాను. లోపలి కెళ్లాక చూద్దునుకదా, అది కరంటు సామాన్లమ్మే కొట్టుకాదు. బజ్జీలూ, సమోసాలూ, టీలూ అమ్మే దుకాణం, ఎండలో కళ్లుబైర్లు కమ్మి పక్కషాపులో కెళ్లాననుకొని బయటికొచ్చి కరంటు షాపుకోసం చూస్తే రెండుపక్కలా వేరే, వేరే షాపులన్నాయిగానీ కరంటు షాపు కనపడలేదు. ఇదేమిట్రా వింతనుకొని కళ్లజోడు తుడిచి మళ్లా పెట్టుకున్నాను. మార్పేమీ లేదు. కరంటు సామాన్లమ్ముతామనే బోర్డున్న కొట్లో టీ అమ్ముతున్నారు. ఇదేమిటయ్యా అనడిగితే, వాళ్లు ఖాళీ చేశాక వీళ్ళొచ్చి బోర్డుదేముందిలే అని అదే వుంచి వీళ్లవ్యాపారం వీళ్లు చేసుకుంటున్నారట. సరే ఎటూవచ్చాను, బజ్జీలు చూద్దామా అంటే నోట్లో నీళ్లూరేలాగా వున్నాయి. తిందామని మొదలెట్టి రుచిగా ఉండడంతో చెప్పకపోవటమే ఒక పుంజీడు బజ్జీలూ, ఒక పుంజీడు సమోసాలూ తిన్నాను. టీ కూడా తాగి వళ్లు విరుచుకుంటూ బయటికొచ్చాను. పార్కింగు చేసిన దగ్గరకెళ్లి చూద్దునుకదా పెట్టాననుకున్న చోట బండి కనబడలేదు. ఈవైపున కాదా బండిపెట్టింది? ఆవైపునా? ఇది నా జ్ఞాపక శక్తికి శంకించటమవుతుంది. దానికి నేనెంతమాత్రము అంగీకరించను. ఒకవేళ నాబండి నెవరన్నా దొంగిలించారా? నాకు భలే నవ్వొచ్చింది. దొంగిలించితే మాత్రం నాకు కలిగే నష్టమేమిటో నాకు తెలియలేదు. పైజేబులో కొకసారి తొంగిచూచుకున్నాను. పార్కింగు స్లిప్పు ఎర్రరంగులో కనబడింది. బండినెవరన్నా దొంగిలించితే పార్కింగువాడు చచ్చినట్టుగా దాని ఖరీదు మొత్తం యిస్తాడు. లేదా కొత్త మోపెడ్ కొనిస్తాడు. అంతేగానీ... చెప్పకపోవటమే... మోపెడ్ నెవరన్నా దొంగిలించితేనే బావుణ్ణనిపించింది ఎంచక్కా పార్కింగువాడు కొనిచ్చే కొత్తమోపెడ్ మీదెళ్ళొచ్చు. ఈదఫా పైకే నవ్వుదామనుకున్నాను. మరలా ఎందుకయినా మంచిదని అటూ ఇటూ నడిచి చూచాను. నా బండెక్కడా కనబడలేదు. ఈ దఫా మరో కొత్తవిషయం ఒకటేమిటీ రెండు కొత్త విషయాలు గమనించాను. ఒకటి–పార్కింగు కుర్రాడు కనబడలేదు. ఒకవేళ టీ తాగానికి వెళ్లాడనుకున్నా పార్కింగు చేసిన బళ్లుండాలి

# బరువు

## బసు పోతన

బతుకులో అరువు తప్పు
అరువులో వున్న బరువు తప్పు
కరువుంటే ఏమిటే ఖచ్చితంగా తెలీదు
కంచంలో కదిలే నాలుగు మెతుకులు
వేళ్ళపై జారే ఆ గెంజి చుక్కలు కనిపించక
నా కడుపులో కరువు ఎడారిలా మారుతుంది.
అక్కడ ఆకలి
ఫిరంగుల్లా కేకలు పెడుతుంది.
ఎడారిలో నరాల యుద్ధం
నిత్యాగ్ని హోత్రమవుతుంది.
నీటికోసమైనా, నీడకోసమైనా
అక్కడ మారణ హోమం
మృత కళేబరంలా
నిత్యం మొలుస్తూనే ఉంటుంది.
బీడుపై చేలు దాహంతో నోరు తెరిచి చూస్తుంటే
నోటిలో నాలుక నీటి చుక్కకోసం
వాటితో పోటీ పడుతుంది.
కళ్ళలో కారుమబ్బులు కమ్ముకొన్నా
కురవడానికి నీటి బొట్టైనా లేక
మనసు గుండెను పిండుకు త్రాగడానికి
ఆచ్ఛాతన లేని దేహంలా
అన్నీ వదులు కుందామంటే
వేలాడే గుడ్డ పీలికల్లా పిల్లలు
'నాన్నా' ఆకలి' అంటూ చూపుల్తో చెబుతుంటారు
నన్ను వదలని ఆకలిలా నావెనక పడుతుంటారు.
నా బ్రతుకులో కరువు తెలిసాక
కరువులోని బరువు తెలిసొచ్చాక
నా బాధల బరువు తెలుసుకుందామని
భుజంపై తుండుగుడ్డ మా ఇంటి దూలానికి వేసి
చితికిన శరీరాన్ని దానికి జతచేసి అడిగితే
కిర్రు కిర్రు మంటూ దూలం ఏదో చెప్పింది.
కాని అప్పుడు
నా శరీరాన్ని మోసే పాదాలు భూమినంటిలేవు.
విందామనుకున్న చెవులు చేతనావస్థలో లేవు.

కదా! వర్షపు నీళ్లు కడిగిన చెట్ల ఆకులాగా రోడ్డంతా నున్నగావుంది. ఒక్క వాహనం కూడా లేదు. మాస్టారూ, మాస్టారూ అని పిలిచినట్లనిపించి ఇటు తిరిగాను. ఏమండీ వెతుకుతున్నారు? ఈ పార్కింగులో టూవీలరుగానీ పార్కుచేశారా? అన్నాడు. నోటంట మాట రాక తలూపాను. బళ్లన్నీ పోలీసులెత్తుకెళ్లారండీ, అని చెప్పి తనదారిని తనెళ్లాడు. పార్కింగు ఫీజుకట్టి పార్కింగు చేసిన బళ్లను పోలీసులెందుకెత్తుకెళతారో అర్థం కాలేదు. పోలీసుల దౌర్జన్యం నశించాలి అని ఉసూరుమటూ పోలీసు స్టేషనుకెళ్లాను. అప్పటికే నాలాటి బాధితులందరూ చేరారు. బాధితుల సంఘాన్నొకదాన్ని స్థాపించి కార్యవర్గ సభ్యులనెన్నుకొనే ఆలోచనల దగ్గర నుండీ ఎవరికివారు ఎంతో కొంత డబ్బిచ్చి వాహనాలు తీసుకుందామనేంత వరకూ గల రకరకాల చర్చలూ జరిగాయి. బాధితులలో ఎవరికో తెలిసినవారికి తెలిసిన కానిస్టేబులు ద్వారా తెలుసుకోగలిగిందేంటంటే ఈ వాహనాల నన్నింటినీ కోర్టుకప్పజెపుతారనిన్నీ, జరిమానా కట్టి మన బండి మనం విడిపించుకోవాలనిన్నీ. మనజేబు బరువు కొంత తగ్గకపోతే చర్చలూ జరిగాయి. మా బాధితులలో ఎవరికో తెలిసినవారికి తెలిసిన కానిస్టేబులుద్వారా తెలుసుకో గలిగిందేంటంటే ఈ వాహనాల మనజేబు బరువు కొంత తగ్గకపోతే కోర్టుదగ్గర విడిపించుకోటానికి బదులు స్పేరుపార్టులవారి దగ్గరనుండి మన బండిని మనవే కొరుక్కోవాలనిన్నీ.

ప్రతివాడి జేబుబరువూ కొంత తగ్గినాక తెలుసుకున్నదేమంటే గ్యారంటీగా మనబండి కోర్టుకే అప్పజెపుతారని. మర్రోజు శలవు పెట్టి కోర్టుకెళ్లి బండి విడిపించుకొచ్చాను.

కోర్టుదగ్గర తెలుసుకున్న దేమంటే -నేను పార్కింగు ఫీజుకట్టి పార్కు చేసిన మునిసిపాలిటీ వాళ్లు పార్కింగుకోసం కేటాయించింది కాదనీ, ఫీజు కట్టించుకునే అధికారం ఎవరికీ ఇవ్వలేదనీ, ఎవరో ఒకడు సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీముక్రింద, ప్రజలను మోసగించాడనిన్నీ.

వన్‌టవునులో వైరుకొందామని వెళ్లటమా?, పెట్రోలు కోసం తిరగటమా?, ఆ దిక్కుమాలిన పార్కింగూ, మిరపకాయ బజ్జీలూ, రేపేమో పొట్టలో గ్యాసని డాక్టరుదీ, మందులషాపు వాళ్లదీ అపాయింటుమెంట్లు తీసుకోవటమా? ఏడిచి కళ్లు కడుక్కున్నట్లుగా వుంది మీ పొదుపు సంబడం అని మా ఇంటివోనరు మనసులో అనుకోవటం నాకు తెలిసిపోయింది.

వహ్వా...వహ్వా ఇతరుల మనసులోని భావాలను చదవగలిగే శక్తి వచ్చిందన్నమాట. ఆ మాటే అన్నాను...సరే సంతోషించాంలే ఇంతోటి తెలివి తేటలకి. మనసులో అనుకోవటం కాదు. బయటికే అరుస్తున్నానంది ఆవిడ.

అనటమైతే గలగలా అనేసింది కానీ డాక్టర్లతోటయితే అపాయివెంటవసరం, మందులషాపువాళ్లతో అపాయింటు మెంటెందుకో చెప్పిందా? ఇలాగే వుంటాయి మాటలు దుబారా చేసేవారికి పలుకులు. గ్రహచారం బాగోక ఏదో నాలుగు డబ్బులు ఖర్చయినంత మాత్రాన పొదుపు చెయ్యాలనే నా మూలాశయాన్ని గ్రహించకపోతే ఎలా చస్తాము? ఏరీతి పొదుపు చేద్దామనుకున్నా సమకాలము వారలుమెచ్చరు కదా 'అని అనుకొనిన వాడనై'...ఏమిటీ వాగ్దానంలో 'అని అనుకొనిన వాడై' అని పాడిన ఘంటశాల మేస్టారు గుర్తొస్తున్నారు. ఎలాగైనా-నా జ్ఞాపకశక్తినీ నా పొదుపు సంకల్ప బలాన్నీ నిరూపించలేకపోతే.. నిరూపించలేకపోతే ఆ తరువాత తట్టక వూరుకున్నాను. సరే టేబులు ఫ్యానుక్కావలసిన వైరు ఒన్‌టవునులో కాపోతే టూటవులనులో కొందాము. అందునా నాకు తెలిసిన కొట్టొకటుండాలి. అంతకు ముందున్న వైరును ఎలుకలు కొడితే, ప్రస్తుతం ఎలుకలు కొట్టిన వైరును కొన్న దక్కడే! చూశారా నా జ్ఞాపకశక్తి. ఆఫీసు లంచవరులో హుషారుగా మోపెడ్డును బయటకు తీవాను. లలలా...లలలా ఈల వేసుకుంటూ బయలుదేరాను. టూటవునులో నాకు తెలిసిన కరెంటు కొట్టుదగ్గరకెళ్ళాను. పార్కింగు కిటకిటగా వుంది. పార్కింగుకోసం చూస్తూ నెమ్మది నెమ్మదిగా పోనించాను. ఎక్కడా ఖాళీ లేదు. పట్టుదలగా బండిని పోనిచ్చాను. ఎట్టకేలకు ఖాళీ కనబడగానే టక్కున బండి స్టాండేశాను. చుట్టూ తప్ప మరిదేన్నీ చూడని వారిగా అర్జునునితో పాటు నన్ను కూడా అంగీకరిస్తారనుకుంటా!

అక్కడనుండీ నడుచుకుంటూ... కుంటూ... కరంటు కొట్టుకు ఓ ఫర్లాంగు దరిదావులకొచ్చాను. అబ్బ పాడుఎండ దంచేస్తోంది. దాహమౌతోంది. ఇంకెంతసేపులే ఇట్టే వైరుకొనుక్కోవటం ఆఫీసుకెళ్లటం అక్కడ చక్కగా కూలింగు వాటరు తాగటం. ఏమిటయ్యా ఆ ఆంగ్లపు ఆలోచనలు-చక్కగా చల్లటి నీళ్లని ఆలోచించొచ్చు గదా! ఎవరిదీ? నేనే నీ మనసులోని మనసును. బాబూ చాలా బిజీగావున్నా కాసేపాగి రావొచ్చు గదా! కూలింగునీళ్ల ఆలోచన రాగానే దాహం కొద్దిగా పెరిగినట్లయింది. బాగానుందయ్యా కూలింగనేది ఆంగ్లమైనా నీళ్లని తెలుగులో ఆలోచించావు. ఓ నా మనసులోని మనసా నిన్ను కాసేపాగమన్నాను కదా! పక్కనే బడ్డీ కొట్టు కనబడింది. బాబూ ఓ సోడా ఇవ్వన్నాను. సోడాలు లేవండీ, డ్రింకిమ్మంటారా? అంటూనే ఓపెను చేసి నా చేతికిచ్చాడు. డబ్బిచ్చేటవ్వటికి ఆ డ్రింకు కుంకుడుకాయ రసంలాగా చేదుగా అనిపించింది. అమ్మయ్య ఇంకా నాలుగడుగులు. అసలక్కడ సోడా అడక్కుండా ఈ కరంటు షాపులో మంచినీళ్లడగవలసింది. ఎట్లాగూ వైరు కొంటున్నాకదా!

ఎండలో ఇంతదూరం నడిచొచ్చేటవ్వటికి తలప్రాణం తోకకొచ్చింది. షాపులో ఎవరూ కనపడలేదు.

ఇదిగో ఏమండీ అని కేకేశాను. ఏం



వరంగల్‌లో కోడం కుమారస్వామి
**శ్రీశ్రీ కవిత్వం ప్రాచ్య పాశ్చాత్య ప్రభావాలు**
గ్రంథావిష్కరణ సభలో డా॥అద్దేపల్లి రామమోహనరావు, అన్నా పరశురాములు, పానుగంటి రామమూర్తి, డా॥కందుల సత్తయ్య తదితరులు ఉన్నారు.

కావాలండీ? అనొక గొంతు వినిపించింది. తేరిపార చూద్దును కదా, ప్రొప్రయిటరు కుర్చీలో ఎవరో ఓ కుర్రాడు కూర్చొని 'యర్రంశెట్టి శాయి' పుస్తకం చదువుతున్నాడు. ఎండలో నుంచి రాబట్టి ముందుగా ఏమీ కనబడలేదు గానీ ఇప్పుడు అంతా కనబడసాగింది. మరొకసారి షాపంతా చూశాను. లోగడ నేనొచ్చినప్పుడున్న మనిషి కనపడలేదు. మొన్నటి ఒన్‌టవును అనుభవం గుర్తొచ్చింది. అదేనయ్యా-బోర్డ దేవుంచి వేరే వ్యాపారం చేయటం. అదేమరి...ప్రతీదీ...చెప్పాలంటే, కుదరదనేది. ఇప్పుడీ షాపుబోర్డూ వ్యాపారమూ అదే వుంచి యాజమాన్యం మారిందన్నమాట. నేనేమీ తెలివితక్కువవాణ్ణి కాదు. బాబూ ఇక్కడ లోగడ నాకు తెలిసినాయనుండాలి కనబడటంలేదు. మానేజిమెంటు గానీ మారిందా అనడిగాను. లేదండీ మానేజిమెంటేమీ మారలేదే అన్నాడాతగాడు, చదువుతున్న పేజీలో వేలలాగేవుంచి. ఓహో తెలిసింది. లోగడ నాకు తెలిసి నాయన భోజనానికెళితే ఈ గుమాస్తా కుర్రకుంక దర్జాగా ప్రొప్రయిటరుసీటులో కూర్చోని పుస్తకాలు చదువుతున్నాడన్నమాట. చూడ్డానికి ఎర్రగా బుర్రగా బాగానున్నాళ్లే, ఆంపొద్దస్తమానూ నీడనుండటమేకదా? ఎర్రగా వుంటంలో ఆశ్చర్యమేముందీ? ఇందాకితన్ని పిలిచేటప్పుడు అనవసరంగా 'బాబూ' అన్నాను ఏమోయీ అంటె సరిపోయేది. మనసులోనేమో-కుర్రకుంకన్నాను... మనసులోనే గాబట్టీ కుర్రవెధవనో, కుర్రనాయాలనో అంటే సరిపోయేది.

ఎవరినుండీ నాయాలంటున్నా రన్నాడతగాడు, కంగారుపడి అబ్బే నిన్నుకాదు ఏదోగుర్తొచ్చి గొణుక్కుంటున్నాను, నిన్ను నాయాలనో కుంకనో నేనెందుకంటాను నాయనా అన్నాను.

సరే బాబూ ఫలానా ఫ్యానుకు ఫలానా గజమున్నర వైరుకావాలీ ఎంతవుద్దన్నాను. చెప్పాడాకుర్రాడు. చెప్పకపోవటమేమీ, నాకు నవ్వాగలేదు! ఏమయ్యా సరిగా వినలేదా, ఏమిటీ, ఏమి కుర్రాళ్లోనయ్యా! సరిగా వినిపించుకోకుండానే రేట్లు చెపుతారు, అని నా పెద్దరికాన్నడ్డం పెట్టుకొని ముద్దుగా విసుక్కున్నాను. నాకు కావలసింది కేవలం వైరే నాయనా! ఫ్యానుతో సహా కాదు అన్నాను. అతని వంక చిలిపిగా చూచి అతని అమాచకత్వానికి మరోసారి నవ్వుదామా అనికూడా అనుకున్నాను.

అవునండి మాస్టరూ నేను చెప్పింది కూడా ఫ్యాను కాకుండా ఉత్త వైరు రేటే, అంతేకాదు మీరనుకుంటున్నట్టుగా ఆ వైరుతోపాటుగా ప్లగ్గుకూడా రాదు. మళ్లా అప్లగ్గు విడిగా కొనుక్కోవాలి అన్నాడు నేను ప్రదర్శిద్దామనుకున్న చిలిపితనంతోనే నావైపు చూస్తూ, అతను చెప్పిన ఆ రేటుకు నేను నోరెళ్లబెట్టి-లోగడొకసారి నేను ఇదేషాపులో ఆ వైరు కొనుక్కెళ్లానయ్యా! అప్పుడింత లేదే రేటు అన్నాను దిగులుగా.

పోయినసారంటే ఎప్పుడంకుల్ ఎన్నాళ్లవుతోందీ అన్నాడు. నా జ్ఞాపకశక్తిని పరీక్షించాలన్న కుర్రకుంకను చూడగానే జాలేసింది. ఒక్కసారి గాలి గట్టిగా పీల్చి ఆ తారీకు చెప్పాను. చెప్పిన తరువాత ఆ కుర్రాడివంక గర్వంగా చూద్దామనుకున్నాను. అంతలోకే గర్వంగా కాదు గంభీరంగా చూద్దామనిపించింది. ఈరెండూ కాదు, గర్వ గంభీరంతోగానీ, గంభీర గర్వంతో గానీ చూస్తే బాగుంటుందనిపించింది. లోగడి రచయితలు తమ పాత్రలచేత ఇలాటి చూపు చూపించారేమో గుర్తుచేసుకుందామని కళ్లు మూసుకున్నాను. కళ్లు మూసుకున్న ఈ కాసేపట్లో కాలాన్ని పొదుపు చేసే నిమిత్తం కళ్లజోడు తీసి తుడవొచ్చనిపించింది. తుడుస్తుండగానే ఏ తారీకన్నారూ అన్న ప్రశ్న వినిపించింది.

కళ్లజోడు శుభ్రంగా తుడిచీ మళ్లా పెట్టుకునీ ఆ కుర్రాడుంటాడనుకున్న వైపు తిరిగి ముఖ కవళికలు వాటంతటవే వేరే రకంగా మారాయి. అకస్మాత్తుగా ఇందాకటి ఇరవయ్యేళ్ల కుర్రాడికి మరో ఇరవయ్యేళ్లు మీదపడ్డాయి. ఇప్పుడతడు నలభై నలభైయిదేళ్లవాడయ్యాడు. చిన్నప్పుడు రిప్ వాన్ వింకిలనో మరో పేరుదో ఓ కథ చదివాను. అతగాడు ద్రాక్ష రసమేదో తాగి ఇరవయ్యేళ్లపాటు నిద్రపోయి లేస్తాడు. ఇప్పుడు నా పరిస్థితి కూడా అదేనన్నమాట. ఇందాక నేను తాగిన కూల్‌డ్రింకు నన్ను ఇరవైఏళ్లపాటు నిద్రపోయేటట్లుగా చేసిందన్నమాట. ఈ ఇరవైయ్యేళ్ళూ నేనెక్కడ పడుకున్నానబ్బా? ఈ కరంటు సామాన్లమ్మే షాపులోనేనా, తిండెవరు పెట్టారో? నాగురించి మా ఇంటి ఓనరేమీ ఎంక్వయిరీ చేయించలేదా? మరి మా ఆఫీసు వాళ్ళేం జేశారో? రేపటి నుంచీ నేనాఫీసుకెళ్లాలా అక్కరలేదా? నేను రిటయిరయినట్లా కాదా? అసలీ ఇరవయ్యేళ్లూ నేనేమయ్యాననుకున్నారో? పెన్షను డబ్బులకేమీ భంగం రాదుకదా? పి ఎఫ్ ఏమవుతుందో? ఇంతకు ముందుతీసుకున్న లోనులు మాత్రం రద్దు చేస్తారనుకుంటాలే?

ఏ తారీకన్నారూ అన్న ప్రశ్న మళ్లా వినిపించింది. ఇటు చూశాను. అదే నలభైదాటిన మనిషి. తలదిమ్మెక్కినట్లనిపించి అటూ ఇటూ విదిలించాను. తలటు తిప్పినపుడు మళ్లా ఆ ఇరవైయ్యేళ్ల కుర్రాడూ తలిటు తలిటు తిప్పినపుడు నలభై దాటిన మనిషీ కనబడ్డారు. టెన్నిసు ప్రేక్షకుడి లాగా మరొకట్రెండు సార్లంటూ ఇటూ చూశాను. అటుచూస్తే ఇరవై, ఇటుచూస్తే నలభై ఇప్పుడు. ఇప్పుడు నాకు నిశ్చయంగా తెలిసింది. నాకు పిచ్చెక్కింది. ఇందాకటి కూల్డ్రింకులో ఏదో నాకు సరివడనిదుంది. అందుకే నాకు ఇలా కనబడుతున్నారు. లేకపోతే ఇదేవన్నా 'ధర్మదాత' సినిమానా? పెద్ద నాగేశ్వరరావూ కుర్ర నాగేశ్వరరావూ కనబడటానికి. కాబట్టి నిశ్చయంగా నాకు పిచ్చెక్కింది. నా ఈ అవస్థను గమనించిన పెద్ద నాగేశ్వరరావు ఒకగ్లాసు మంచినీళ్లిచ్చాడు. తాగేక కాస్త తేరుకున్నాను. మమ్మల్నిద్దరినీ చూసి కంగారువడుతున్నారా? అన్నాడు. చిన్న నాగేశ్వరరావు మాత్రం ఇలాటివి రోజూ చూచేవాడిలా నవ్వుతున్నాడు. మా ఇద్దరివీ ఒకే పోలికలులెండి కొత్తవాళ్లు ఒకింత కంగారుపడతారు అన్నాడు 'పెనా'.

మళ్ళా ఏమిటయ్యా? 'పెనా' అంటే పెద్దనాగేశ్వరరావూ అని అర్థం. ప్రతీదీ... వివరించాలంటే... మరి... కష్టమే? నాకేం కావాలో తో మొదలెట్టి లోగడ నేనిదే షాపులో వైరుపట్టుకెళ్లటం వరకూ ఆ తారీకుతో సహా అంతా మరోసారి చెప్పాను. పనిలో పనిగా ఆరోజున వీళ్లిద్దరిలో ఎవరూ కూడా షాపులో లేని సంగతి కూడా చెపుదామనుకున్నాను. కాని అన్నీ ఒకేసారి చెపితే గజిబిజి పడి అన్నట్లుగా తలపంకిద్దామని చూస్తున్నాను. అతనలా ఏమనలేదు.

ఆరోజున వేమిద్దరమూ షాపులో లేనిమాట నిజమేలెండి. ఎందుకంటే, వీడు ఆరోజునే పుట్టాడు. వీళ్లమ్మకు అదేలెండి నాభార్యకు నొప్పులొస్తుంటే నేనే హాస్పటలుకు తీసుకెళ్లాను. అందుకని మా ఇద్దరికీ ఆరోజున షాపులో వుండటం కుదరలేదు. ఆ రోజున మీకు వైరమ్మినాయన మానాన్నగారు. ఆయనిప్పుడు కీర్తిశేషుడులెండి. అన్నాడు 'పెనా'. ఆయన కీర్తిని శేషించినా, డబ్బుని శేషించినా వైరుని కొనక తప్పని నేను ఆ వైరువాళ్ళు చెప్పిన కొని మళ్ళా ఈ ఎండలో బండిపార్క్ చేసిన దగ్గరకు నడిచిపోలేక షేరు ఆటోలో వెళ్లి, అక్కడ్నుంచి నాబండిమీద ఆఫీసుకెళ్లాను.

షేరు ఆటోలో వెళ్లటం మూలంగా డబ్బు పొదుపు చేయొచ్చునేది మీరు తెలుసుకోవాలి.